**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

**MANA VAARTHA**





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల  శనివారం 10 జనవరి 2025  పేజీలు : 5 వేల : 2.00


## త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు..
# అంతా సిద్ధంగా ఉండండి



త్వరలోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.గాంధీభవన్లో జరిగిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విధిగా తీసుకెళ్ళేందుకు క్షేత్రస్థాయిలో నాయకులు కీలకపాత్ర పోషించాలని వారికి సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు ఏ విధంగా ఉన్నాయో ఆరా తీశారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఇంచార్జీలు, స్థానిక నాయకత్వాల మధ్య ఉన్న అంతరాలు తదితర అంశాలపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలపడం కోసం తెలంగాణ అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మన్మోహన్ సింగ్ భారతరత్న ఇవ్వాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామని వివరించారు. మన్మోహన్ సింగ్ హయంలోనే తెలంగాణ వచ్చిందన్నారు. పాత బస్తిలో కొత్తగా నిర్మించిన ప్లైఓవర్ కు మన్మోహన్ సింగ్ పేరు పెట్టామని తెలిపారు. జనవరి 26వ తేదీన రైతు భరోసా ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు కూలీలకు ఏడాదికి 12,000వేల రూపాయలు కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. 21వేల కోట్లతో రుణమాఫీ చేశామని.. ఒక ఏడాదిలోనే 54 వేల కోట్లు రైతుల సంక్షేమ కోసం ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఇప్పటివరకు 4000వేల కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించినట్లు ఆయన తెలిపారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వస్తుందని కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. ఇంకా నోటిఫికేషన్ రాలేదు కానీ ఇప్పటినుంచే ఊళ్లలో ఎన్నికల సందడి షురూ అయ్యింది. కొన్ని గ్రామాల్లో కార్యకర్తలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలపై ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ ప్రచారం మొదలుపెట్టారు. ఇంకా ఎన్నికల రావడమే ఆలస్యం ప్రచారాలకు రెడీ అయిపోతున్నారు కార్యకర్తలు.

## కొత్తగూడెంలో ప్రైవేట్ హాస్పిటల్ సీజ్




కొత్తగూడెంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ ప్రయివేట్ హాస్పిటల్ను సీజ్ చేసినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.మధు వరన్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దీన్ తెలిపారు. కొత్తగూడెంలోని పలు ప్రయివేట్ హాస్పిటళ్లను తనిఖీ చేశారు. గణేశ్ టెంపుల్ ఏరియాలో అర్హత లేని వాళ్లు ట్రీట్ మెంట్ చేయడంతో పాటు డయాగ్నస్టిక్ నడుపుతున్నట్టు తమ తనిఖీల్లో గుర్తించామని అధికారులు తెలిపారు. ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, హెూమియోపతి, సిద్ధ, యునాని, ఫిజియోథెరపీ, ల్యాబ్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు తప్పనిసరిగా పర్మిషన్స్? తీసుకోవాలన్నారు.

## తెలంగాణలో యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు




తెలంగాణలో యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగనున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు యథావిధిగా కొనసాగనున్నాయి. ఈ క్రమంలో నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశ్రీ సీఈవో శివ శంకర్ లోతేటి చర్చలు జరిపారు. పేషెంట్లకు ఇబ్బంది కలిగించకుండా వైద్య సేవలు అందించాలని సీఈవో విజ్ఞప్తి చేశారు. దీంతో.. రేపు యథావిధిగా సర్వీసులు కొనసాగిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. సంవత్సర కాలంలో ఆరోగ్యశ్రీ కోసం హాస్పిటళ్లకు రూ.1130 కోట్లు చెల్లించింది సర్కార్. సుమారు రూ.730 కోట్లు బకాయి పెట్టి పోయింది గత సర్కార్. వాటన్నింటినీ ప్రజాప్రభుత్వం చెల్లించింది. 2013 నుంచి పెండింగ్‌లో ఉన్న ప్యాకేజీల రేట్లను రివైజ్ చేసినట్టు సీఈవో గుర్తు చేసింది. ప్యాకేజీల ధరలను సగటున 22 శాతం పెంచింది ప్రజా ప్రభుత్వం. కాగా.. బుధవారం రాష్ట్రంలో ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు ఈనెల 10వ తేదీ నుంచి నిలిపివేస్తామని ప్రభుత్వాన్ని తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు హెచ్చరించాయి. ఈమేరకు ఆరోగ్యశ్రీ సీఇవోకు ఈ-మెయిల్స్ పంపించాయి. ఏడాది కాలంగా తమకు బకాయిలు చెల్లించడం లేదని, ఈనెల 10లోగా తమ పెండింగ్ బకాయిల అంశాన్ని పరిష్కరించాలని, లేకుంటే అదే రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్నీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తామని అల్టిమేటం జారీ చేశాయి. ఆరోగ్యశ్రీతో పాటుగా.. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం, జర్నలిస్టు హెల్త్ స్కీమ్ లలో కూడా భారీగా బకాయిలు ఉన్నాయన్నారు. పెండింగ్ బకాయిల వల్ల ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ తెలిపింది.ర్వేదం, ప్రకృతి వైద్యం, హెూమియోపతి, సిద్ధ, యునాని, ఫిజియోథెరపీ, ల్యాబ్?లు, డయాగ్నస్టిక్ సెంటర్లు తప్పనిసరిగా పర్మిషన్స్ తీసుకోవాలన్నారు.

## తెలంగాణ భవన్ దగ్గర పోలీస్ వాహనాల మోహరింపు




బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ అయిన తెలంగాణ భవన్ దగ్గర భారీ సంఖ్యలో పోలీస్ వాహనాలు మోహరించాయి. ఆ పార్టీ ఎమ్మెల్యే కేటీఆర్.. ఏసీబీ విచారణకు హాజరయిన క్రమంలోనే ఆ పార్టీ ఆఫీస్ దగ్గర సెక్యూరిటీ పెంచారు పోలీసులు. 2025, జనవరి 9వ తేదీ మధ్యాహ్నం తర్వాత పెద్ద సంఖ్యలో పోలీస్ వాహనాలు ఆ ప్రాంతంలో ఉండటం విశేషం. ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరైన క్రమంలోనే.. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ ఆఫీసుకు చేరుకున్నారు. విచారణ తర్వాత కేటీఆర్ బయటకు వస్తారా లేక అరెస్ట్ అవుతారా అనే చర్చ ఆ పార్టీలో జోరుగా సాగుతుంది. ఈ క్రమంలోనే ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర కీలక నేతలు, పార్టీ కార్యకర్తలు వేలాది మంది పార్టీ ఆఫీసుకు రావటంతో.. పోలీసులు అప్రమత్తం అయ్యారు. నిత్యం రద్దీగా ఉండే ఏరియా కావటం.. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే రోడ్డు కావటంతో ముందస్తుగా సెక్యూరిటీని టైట్ చేశారు పోలీసులు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లు ఏదైనా ఆందోళన చేస్తే అక్కడి నుంచి తరలించటానికి.. పోలీస్ వ్యాన్స్ సైతం సిద్ధంగా ఉండటం.. పార్టీ ఆఫీస్ సమీపంలోనే రోడ్డు పక్కన పార్క్ చేసి ఉండటం విశేషం.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## మా డబ్బులు ఎప్పుడొస్తాయ్



వ్యవసాయ భూముల క్రయ విక్రయాలకు ఏకకాలంలో రిజిస్ట్రేషన్, పట్టా హక్కులు కల్పించేందుకు 2020 నవంబరు 2న ధరణి పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి వ్యవసాయ భూములకు తహసీల్దారు కార్యాలయాలు, వ్యవసాయేతర భూములకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. అనివార్య కారణాలతో రిజిస్ట్రేషన్ స్లాట్ రద్దయితే చెల్లించిన సొమ్ము తిరిగి ఇచ్చే విషయంలో స్పష్టత కరవైంది. గతంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ రద్దయితే తిరిగి ఇచ్చేవారు. ధరణి స్లాట్ రద్దయిన డబ్బులకు అయిదేళ్లుగా నిరీక్షించాల్సి వస్తోంది.ఎవరికీ తెలియకుంటే ఎలా?సాంకేతికపరమైన తప్పిదాలు, విక్రయించిన వ్యక్తి కుటుంబాల నుంచి అభ్యంతరాలు, ఇతర కారణాలతో స్లాట్ బుక్ చేశాక రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోతోంది. ముందే చెల్లించిన స్లాట్ డబ్బులు తిరిగి రావాలంటే ఎవరికి ఫిర్యాదు చేయాలో రైతులకు తెలియడంలేదు. తహసీల్ కార్యాలయ అధికారులను సంప్రదిస్తే తమకు ఎలాంటి సమాచారం లేదని చేతులెత్తేస్తున్నారు. ఈ విషయమై మీసేవలో సీసీఎల్ఏ(భూ పరిపాలన ముఖ్య కమిషనర్)కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సొమ్ము కోసం రైతులు మీసేవ, తహసీల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు.

## టీజేయు ప్రెస్ క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కమలాపూర్ సిఐ హరికృష్ణ



**కమలాపూర్ జనవరి 09 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కమలాపూర్ సిఐ హరి క్రిష్ణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజా శ్రేయస్సు కోరుకునేవారు జర్నలిస్టని ఆయన అన్నారు. అలాగే కమలాపూర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పాత్రికేయ, ఎలక్ట్రికల్ విలేకరులకు మరియు మండల అధికారులకు, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా మౌటం కుమారస్వామి కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు జిల్లా కార్యదర్శి జూపాక విక్రం మండల సహాయ కార్యదర్శి ఎండి సందాని,మండల కోశాధికారి కొండపర్తి సురేష్ కార్యవర్గ సభ్యులు డాకూరి రాజశేఖర్, కొలుగూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల విద్యా వికాసానికి ఫాతిమా షేక్ కృషి ఎనలేనిది




**జనవరి 9 మన వార్త ప్రతినిధి**

**–మైనార్టీ గురుకులాల ఆర్ఎల్ సి కిరణ్మయి...**

మహిళల విద్యా వికాసానికి అభ్యున్నతికి సామాజిక అవరోధాలను అధిగమించి సావిత్రిబాయి పూలేతో పాటు విద్యాసంస్థలు నడిపిన ఆధునిక భారత మొదటి ముస్లీం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని విద్య వ్యవస్థ అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎనలేనిదని మైనార్టీ గురుకులాల ఆర్ఎల్ సి కిరణ్మయిఅన్నారు. గురువారం ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆర్ఎల్ సి కిరణ్మయి సిబ్బందితో కలిసి ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎల్ సి కిరణ్మయి మాట్లాడుతూ ఫాతిమా షేక్ సావిత్రిబాయి పూలే సహోపాధ్యాయి పూలే దంపతులతో కలిసి అసమానతలపై పోరాడిన దీశాలిఅనిఅన్నారు. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పాలిట ఫాతిమా షేక్ చదువుల తల్లి అని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. అంతకంటే ముందు పాఠశాలలో ఓ విద్యార్థిని వేసిన ఫాతిమా షేక్ వేషధారణ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయురాలకు చాలా బాగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ రూపరాణి, ఉపాధ్యాయురాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం



**–కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస రెడ్డి...**

**గజ్వేల్ జనవరి 09(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితరుల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం కలిసి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఎకరాకు ఏడాదికి రూ. 12,000 ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో సారిక రెడ్డి గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి ఎకరాకు పదివేలు మాత్రమే ఇచ్చేదని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ఏడాదికి ఎకరాకు రూ. 12000 ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరిట గుట్టలకు, రోడ్లకు, ఇళ్ల స్థలాలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, సాగుకు వినియోగంలో లేని భూములకు ఇచ్చి రాష్ట్ర ఖజానాను దోచుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలతో పాటు భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేలను ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పాటుపడుతుందని ఆమె పేర్కొన్నారు. అన్నదాతలతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం వివిధ సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుందని, త్వరలోనే అమలు జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వం మనుగడ కోసం ప్రజల ఆశీర్వాదాలు కాంగ్రెస్ పార్టీకి ఉంటాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయం అన్నారు.


## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ జనవరి 09(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ చేతుల మీదుగా భారత్ ఖాదీ క్లాత్ స్టోర్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ భారత్ ఖాదీ క్లాస్ స్టోర్ యజమాని నరేందర్ రెడ్డిని అభినందించారు. వినియోగదారుల మన్నన పొందుతూ మంచి గుర్తింపు తెచ్చుకున్న భారత్ ఖాదీ క్లాత్ స్టోర్ మంచి గుర్తింపు పొందిందని, యువత వ్యాపారంలో రాణించాలని ఉద్దేశంతో సొంతగా వ్యాపారాన్ని కొనసాగిస్తూ పదిమందికి ఉపాధి కల్పిస్తున్న నరేందర్ రెడ్డి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, ఆరిఫ్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, బాలేష్, సతీష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాలను కలుపుకొని కొత్తగూడెం,పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ చేసే ఆలోచనను విరమించుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజనుల హక్కులు,చట్టాలకు తీవ్ర విఘాతం పాల్వంచ,కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతమైన పాల్వంచ ఏజెన్సీ,మున్సిపాలిటీ వివాదం కోర్టులో నడుస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ చేయడం చట్ట విరుద్ధం గిరిజన ఆదివాసి షెడ్యూల్ ప్రాంతాలను మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం రాజ్యాంగ విరుద్ధం74వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243జడ్ సి ప్రకారం ప్రకరణ 244(1) 244(2) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలకు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు,వర్తింపులో మినహాయింపు ఉందని స్పష్టంగా చట్టం చెబుతున్న రామవరం ఏజెన్సీ పరిధిలో ఉన్న 7 వార్డులను కార్పొరేషన్ లో ఎలా విలీనం చేస్తారో ఎం ఎల్ ఏ కునంనేని సాంబశివరావు గారు గిరిజనులకు సమాధానం చెప్పాలిమున్సిపల్ కార్పొరేషన్ పేరుతో రాబోయే నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా ఎస్ టి నియోజకవర్గం కాకుండా చేసే కుట్రగిరిజన సంఘాల జె ఏ సి నాయకుల డిమాండ్ఈరోజు స్థానిక కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన గిరిజన సంఘాల జె ఏ సి నాయకుల సమావేశంలో న్యాయవాది– ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్,ఆదివాసి సంఘాల ఐకాసా రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర మాట్లాడుతూ కొత్తగూడెం,పాల్వంచ సుజాతనగర్ రామవరం ప్రాంతాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ చేయడం ముమ్మాటికి గిరిజన హక్కులను,చట్టాలను కాలరాయడమేనని ఏజెన్సీ ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ చేస్తే గిరిజనులకు రావలసిన ఫలాలు,హక్కులు, చట్టాలు నీరుగారే ప్రమాదం ఉందని రియల్ ఎస్టేట్, కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై గిరిజనేతరుల మెప్పు కొరకే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటును తెరమీదకు తీసుకొస్తున్నారని దీనిని తిప్పి కొట్టడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి ఉద్యమానికి గిరిజనులు సిద్ధమవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ఈ విషయమై స్పందించాలని త్వరలోనే గిరిజన చట్టాల పరిరక్షణ కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించి గవర్నర్, రాష్ట్రపతిని కలవనున్నట్లు జేఏసీ నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాంబాబు నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు శివనాయక్, వంశీ నాయక్ భరత్ ,చిట్టి రామవరం జేఏసీ నాయకులు గోబ్రియా నాయక్, బానోత్ పూర్ణ చందర్, శ్రీనివాస్, రాజ్కుమార్,గిరిజనన్యాయవాదుల సంఘ నాయకులు ధరావత్ రాధాకృష్ణ, లావుడియా రమేష్ నాయక్, లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు భాస్కర్ జాదవ్, కుమార్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా నరేష్ నాయక్ నియామకం



**జనవరి 9 మన వార్త ప్రతినిధి**

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల అసెంబ్లీ మిడ్జిల్ మండలంలోని పెద్ద గుండ్ల తండా గ్రామపంచాయతీ మరల బాయ్ తండా కు చెందిన మెగావత్ నరేష్ నాయక్ ను రాష్ట్ర సంస్థ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ నియమించారు. నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నరేష్ నాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన డీకే అరుణమ్మ.కు కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందున పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతన మిడ్జిల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నరేష్ నాయక్ నియామకం కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాప్రదర్శన జిల్లా సన్నాక ప్రదర్శనకు ఈనెల 19న జిల్లాకు మందకృష్ణ మాదిగ రాక



**హనుమకొండ జిల్లా జనవరి 09(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరుగు 1000 గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఈ నెల 19న హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగు సన్నాహక ప్రదర్శనకు మంద కృష్ణ మాదిగ గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని అంబేద్కర్ సెంటర్ కు రావాలని ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈరోజు హరిత కాకతీయ హోటల్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో మంద కుమార్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్సీల వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మాదిగలను మోసం చేస్తున్నందుకు నిరసనగా మాదిగల ఆవేదన ఆగ్రహం అంటే ఏంటో చూపించడానికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ ఆలోపు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా మాదిగలు సంతోషంగా డప్పు కొడతారని వర్గీకరణ చేయకుండా ఇంకా మాదిగలను మోసం చేస్తే ప్రభుత్వానికి చావు డప్పు కొట్టి మాదిగల ఆగ్రహం చూపిస్తామని హెచ్చరించారు ఇప్పటికే సమాజంలోని కవులు కళాకారులు మేధావులు పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ హైదరాబాదులో జరుగు 1000 గొంతులు లక్షల డప్పుల ప్రదర్శనకు సంఘీభావంగా తమ మద్దతు తెలిపారని మాదిగలకు అండగా ఉంటామని వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి మాదిగల పక్షాన నిలబడడానికి సమస్త సమాజం కంకణబద్ధమైందని గుర్తు చేశారు. ఈనెల 19న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ జిల్లా కేంద్రంలో జరుగు డప్పుల ప్రదర్శనకు విచ్చేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్క గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పును చంకనేసుకుని అంబేద్కర్ కూడాలకి రావాలని విజ్ఞప్తి చేశారు. రాజారపు భిక్షపతి మాదిగ , శనిగరపు రవీందర్ మాదిగ,నద్దునూరి ప్రసాద్ మాదిగ,మాదిగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుఈర్ల సాగర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ,మాదిగ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి రామంచరాజేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సుంచు రజిని కుమార్ మాదిగ,డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోయిల రవి మాదిగ,మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల నియోజకవర్గం గంభీరావుపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**గంభీరావుపేట జనవరి 9 మన వార్త( ప్రతినిధి )**


సిరిసిల్ల నియోజకవర్గం గంభీరావుపేట మండలంలో తెలుగుదేశం పార్లమెంట్ నియోజకవర్గఆడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవునూరు దయాకర్ రావు మరియు పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టడం జరిగింది. ఉత్సాహవంతులు, తటస్తులు, మేధావులు చాలామంది సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి ఉత్సాహం చూపడం జరిగింది. పార్లమెంట్ ఆడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాసరెడ్డి , ఆవునురి దయాకర్ రావు, చేపూరి ప్రభాకర్ నూతనంగా సభ్యత్వం పొందిన వారిని అభినందిస్తూ మండలంలో అధిష్టానం చూపిన పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరడమైనది. గతంలో తెలుగుదేశం పార్టీని విడి టిఆర్ఎస్ లో చేరిన అనేక మంది నాయకులు తిరిగి పార్టీలో చేరి సభ్యత్వం పొందడం జరిగింది. చేపూరి ప్రభాకర్, అధ్యక్షులు మండల పార్టీ గంభీరావుపేట, సిరిసిల్ల నియోజకవర్గం.

## ఎమ్మెల్యే కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9 ( మన వార్తా ప్రతినిధి)** పారిశ్రామిక కేంద్రంగా ఉన్న కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ తో పాటు సుజాతనగర్ ప్రాంతాలను కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మహిళా సంఘ సభ్యులు పాలాభిషేకం నిర్వహించారు. బుధవారం శేషగిరి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనమనేని తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషతో కలిపి ఉన్న చిత్రపటానికి పాలభిషేక కార్యక్రమాలు చేశారు. అలాగే పెద్ద ఎత్తున పూలు జల్లి అభిమాని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా నాయకురాలు కరిష రత్నకుమారి మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతోపాటు సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలను కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల ఈ రెండు పట్టణాల్లోని స్థలాలకు, ఇళ్లకు విలువలు పెరగడమే కాకుండా సామాన్య పేద ప్రజల జీవనోపాధి కూడా మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షాహిన్ , భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, షమీం, అనసూయమ్మ, వీణ, జ్యోతి, శాంతి, బుజ్జమ్మ, కైసర్, నిర్మల, భారతి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ




**గంభీరావుపేట జనవరి 9 మనవార్త( ప్రతినిధి )** 146 మంది లబ్ధిదారులు 1,46,16,936 రూపాయల విలువ గల చెక్కులు పంపిణీ.ఎఎంసి చైర్మన్ కోమిరిశెట్టి విజయ తిరుపతి కామెంట్స్ ప్రజలు కి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుసున్నది.ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి.సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారు.రైతులకు రుణమాఫీ తో పాటు సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నది జనవరి 26 నుండి రైతు భరోసా సంవత్సరానికి 12000 వేలు.భూమిలేని నిరుపేద కుటుంబాలకు కూడా సంవత్సరానికి 12 వేల రూపాయలు వేస్తున్నది కొత్త రేషన్ కార్డు లను జనవరి 26 నుండి మంజూరు చేస్తుంది.పేద ప్రజలకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నాడు కాంగ్రెస్ ప్రభుత్వం సి ఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ అమలు చేశారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహాలకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల కి పెంచింది.కార్యక్రమం లో తహసీల్దార్ భూపతి, ఎం పీ డి వో రాజేందర్,ఎ ఏం సి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, కాంగ్రెస్ నాయకులు పర్శ హన్మండ్లు, కొమిరిచేట్టి తిరుపతి, పర్శరాములు, గంగి స్వామి, రాజా గౌడ్ రాంచంద్ర రెడ్డి తదితరులు పాలుగోన్నారు.

# లక్షల డప్పుల, వేల గొంతుకల సభను విజయవంతం చేయగలరని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు





**-హైదరాబాద్ లో జరిగే ఫిబ్రవరి7 న జరిగే సభను విజయవంతం చేయాలని జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు కూడా పిలుపునిచ్చారు..**

**జనవరి 09 ఎల్కతుర్తి (మనవార్తప్రతినిధి అడ్డూరి అనిల్** )ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరుగు 1000 గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఈ నెల 19న హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగు సన్నాహక ప్రదర్శనకు మంద కృష్ణ మాదిగ గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని అంబేద్కర్ సెంటర్ కు రావాలని ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈరోజు హరిత కాకతీయ హెూటల్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో మంద కుమార్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్సీల వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మాదిగలను మోసం చేస్తున్నందుకు నిరసనగా మాదిగల ఆవేదన ఆగ్రహం అంటే ఏంటో చూపించడానికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ ఆలోపు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా మాదిగలు సంతోషంగా డప్పు కొడతారని వర్గీకరణ చేయకుండా ఇంకా మాదిగలను మోసం చేస్తే ప్రభుత్వానికి చావు డప్పు కొట్టి మాదిగల ఆగ్రహం చూపిస్తామని హెచ్చరించారు ఇప్పటికే సమాజంలోని కవులు కళాకారులు మేధావులు పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ హైదరాబాదులో జరుగు 1000 గొంతులు లక్షల డప్పుల ప్రదర్శనకు సంఘీభావంగా తమ మద్దతు తెలిపారని మాదిగలకు అండగా ఉ ంటామని వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి మాదిగల పక్షాన నిలబడడానికి సమస్త సమాజం కంకణబద్ధమైందని గుర్తు చేశారు. ఈనెల 19న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ జిల్లా కేంద్రంలో జరుగు డప్పుల ప్రదర్శనకు విచ్చేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్క గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పును చంకనేసుకుని అంబేద్కర్ కూడాలకి రావాలని విజ్ఞప్తి చేశారు.శనిగరపు రవీందర్ మాదిగ,నద్దునూరి ప్రసాద్ మాదిగ,మాదిగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుఈర్ల సాగర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ,మాదిగ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి రామంచరాజేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సుంచు రజిని కుమార్ మాదిగ,డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోయిల రవి మాదిగ,మరియు ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ , ప్రధాన కార్యదర్శి అడ్డూరి అనిల్ మాదిగ , కార్యదర్శి సురేష్ మాదిగ, చింతలపల్లి ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు మైస శ్రీకాంత్ మాదిగ, మరియు యూత్ నాయకులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ అడ్డూరి నవీన్ మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీలో ముగ్గుల పోటీలు...



**గంభీరావుపేట జనవరి 9 మన వార్త( ప్రతినిధి )**గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీల ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన డబ్ల్యు ఈసీ కోఆర్డినేటర్ వి.వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ ముగ్గుల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను మరియు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా వివిధ రకాలుగా, వివిధ రంగులతో అందంగా వేశారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రిన్సిపాల్ డాక్టర్. వి. విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ ఎన్ ఎస్ ఎస్ పిఓ ఈవో పాక ధర్మపురి ,టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, శ్రీనివాస్,తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలుడి వైద్యానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం



**-పదో తరగతి వరకు మెరుగైన విద్యను అందిస్తామని భరోసా..**

**-కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం..**

**రాజన్న సిరిసిల్ల, జనవరి -9 ( మన వార్త ప్రతినిధి దెబ్బటి ప్రవీణ్ )**బాలుడి వైద్యానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా కు చెందిన రమావత్ చందు కొడుకు రమావత్ రోహిత్ ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలోని బీసీ సంక్షేమ హాస్టల్లో చదువుతున్నాడు. ఇటీవల పాముకాటు తో గాయపడి దవాఖానా లో చికిత్స పొందాడు. వైద్య ఖర్చులకు సంబంధించి రూ. 1 లక్ష 50 వేల రూపాయల చెక్కును రమావత్ చందు భార్య రజిత కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం అందజేశారు. అలాగే విద్యార్థికి పదో తరగతి దాకా మెరుగైన విద్యను అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా ముగ్గుల పోటీలకు బహుమతులు



**లక్షెట్టిపేట జనవరి 9( మన వార్త రిపోర్టర్ మధు చారి)** మున్సిపాలిటీ పరిధిలోని సరస్వతి శిశు మందిర్ లో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి శ్రీ శివ సాయి గణేష్ సేవ సమితి అధ్యక్షులు పాటిబండ్ల ప్రసన్న శ్రీరామమూర్తిగార్ల అబ్బాయి శశిధర్ జన్మదిన సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న పిల్లలకు 2000 రూపాయల విలువగల బుట్టలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య చేతుల మీదుగా పిల్లలకు బుట్టలు అందజేయడం జరిగినది మరియు పిల్లలకు సమితి సభ్యులు తాటికొండ రమాదేవి గారు బిస్కెట్ ప్యాకెట్స్ అందజేయడం జరిగినది జైన పద్మ జన్మదిన సందర్భంగా పల్లిపట్టి ప్యాకెట్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమితి సభ్యులు పాటిబండ్ల ప్రసన్న ,నార్ల సుమతమ్మ తాటికొండ రమాదేవి, నల్మాస్ ధనలక్ష్మి జైన్ పద్మ, పాలకుర్తి లావణ్య వైష్ణవి ,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారనికై ఏఐటియుసి ఆధ్వర్యంలో కోతగూడెం ఏరియా జిఎం ఆఫీస్ వద్ద భారీ ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9( మన వార్త ప్రతినిధి )**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని,ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారానికై సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద రుద్రంపూర్ లో కాంట్రాక్టు కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నాడు బారి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా జియం శ్రీ సాలెం రాజు గారికి నాయకులు వినతి పత్రం సమర్పించారు. సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి వీరస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని,ఆరు నెలల ఈపీఎఫ్ డబ్బులను తక్షణమే చెల్లించి అందరికీ ఈపీఎఫ్ కార్డులు ఇవ్వాలని, సీఎంపిఎఫ్ పాస్బుక్కులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలను ప్రతినెల సకాలంలో చెల్లించాలని కోరారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏఐటియుసి అన్ని విభాగాల కాంట్రాల కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలను చేపడుతుందని,అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ ధర్నాలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి .వీరస్వామి కేజీఎం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి. మల్లికార్జున్ కే జి ఎం ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు గారు అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య గారు సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ సుధాకర్ గారు బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సంద బోయిన శ్రీనివాస్ గారు బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు బండారి మల్లయ్య గారు వీకే వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి ఎం మధు కృష్ణ ఏరియా స్టోర్స్ ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్ గారు గౌరీ వరప్రసాద్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ శిక్షణ




**వేములవాడ, జనవరి 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ప్రభుత్వ విద్యా సంస్థల్లో కార్పొరేట్ స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభించామని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వెల్లడించారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు(కెజిబివి) లలో ఐఐటి,జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగి కెజిబివిలో విద్యార్థినులకు ఐఐటి,జేఈఈ,నీట్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమర్ ఝా కలిసి గురువారం లాంఛనంగా ప్రారంభించారు.

# మండల అధ్యక్షులుగా రెండవసారి పంజాల అశోక్ గౌడ్ ఎన్నిక



**గజ్వేల్ జనవరి 09, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల అధ్యక్షులుగా పంజాల అశోక్ గౌడ్ గురువారం సిద్ధిపేట జిల్లా కార్యాలయంలో వివిధ మండల అధ్యక్షులను ప్రకటించిన. జిల్లా ఎన్నికల అధికారి అమర్నాథ్ సారగ్ ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ మండల అధ్యక్షులుగా రెండవసారి అవకాశం కల్పించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మండల సీనియర్ నాయకులు రాష్ట్ర నాయకులు జశ్వంత్ రెడ్డి మండల ఇన్చార్జి నందన్ గౌడ్ జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు మరియు నా మండల సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలుతెలియజెస్తున్నను నాపై నమ్మకం పెట్టుకొని మళ్లీ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు బిజెపి పార్టీ బలోపేతానికి నా శాయశక్తులా కృషి చేస్తానని తెలియజెస్తున్నను.

# ప్రవీణ్ కుమార్ ను అభినందించిన టీజిఎస్సీపిసిఆర్ చైర్పర్సన్




**హనుమకొండ జిల్లా జనవరి09(మనవార్త ప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):**హనుమకొండ జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖ అనుబంధ సంస్థ బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ జె శ్రీనివాస రావు గురువారం రోజున హైదారాబాద్ కమిషన్ కార్యాలంలో అభినందించారు. బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్ర స్థాయి నుంచి తీసుకోవాల్సిన చర్యలు, బాలల పరిరక్షణ కమిటీల బలోపేతం, మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పరిధిలో హనుమకొండ జిల్లాలో కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల అదాలత్ కార్యక్రమం విజయవంతం కావడానికి క్రియాశీలకంగా పాత్ర పోషించినందుకు, బాలల న్యాయ చట్టం అమలు, అధికారుల సమన్వయంతో పనిచేస్తూ బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నందుకు ప్రశంసిస్తూ అభినందన పత్రాన్ని అందచేసారు.ఈ పలువురు అధికారులు ప్రవీణ్ కుమార్ ను అభినందించారు.

# కన్నాయాదవ్ ను పరామర్శించిన ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ జనవరి 09(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ కు చెందిన యాదవ సంఘం నాయకుడు కన్న యాదవ్ తండ్రి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ గురువారం కన్న యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారితో పాటు నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# డిడిఎస్ అక్రమాలపై మహిళా కమిషన్ కు పిర్యాదు

**జహీరాబాద్, జనవరి 9 (మన వార్తా):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతంలో ఉన్న డిడిఎస్ (దక్కన్ డెవలప్మెంట్ సొసైటీ) పై డిడిఎస్ బాధిత మహిళలు మహిళా కమీషన్ చైర్మన్ నారెల్ల శారద కు పిర్యాదు చేశారు. స్థానిక నియోజకవర్గం 45 గ్రామాల నుండి వేయి మంది డిడిఎస్ బాధిత మహిళా సభ్యుల సంతకాలతో సేకరించిన వినతి పత్రాన్ని మహిళా సంఘాల 12 మంది ప్రతినిధులు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు పిర్యాదు చేసినట్లు మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. డిడిఎస్ లో గతంలో సభ్యులుగా ఉన్న మహిళలు రెండు దశాబ్దాలుగా తాము పొదుపు చేసిన డబ్బును తిరిగి ఇవ్వకుండా, బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసిశారని, అట్టి డబ్బు ప్రస్తుతం కోట్లల్లో ఉంటుందని కమీషన్ కు తెలిపారు. బాల్వాడీల పేరిట ఉచితంగా సేకరించిన భూములను డిడిఎస్ సొంతానికి రిజిస్ట్రేషన్ చేసుకుని తమకు సంబంధం లేకుండా విక్రయించారని ఆరోపించారు. ప్రస్తుతం తమ వాటా డబ్బులు అడిగితే ఇవ్వకుండా తిరస్కరిస్తున్నారని మహిళాకమిషన్ కు చెప్పుకున్నారు. డిడిఎస్ మహిళా సభ్యుల ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదును కమీషన్ పరిశీలించారు. డిడిఎస్ బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని కమీషన్ చైర్మన్ నారెళ్ళ శారద మహిళ సంఘాల ప్రతినిధులకు భరోసా ఇచ్చారు.

## స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కొత్తపల్లి విద్యార్థిని ఎంపిక



**గంభీరావుపేట జనవరి 9 మన వార్త (ప్రతినిధి )**రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ /17 ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ పోటీలు అక్టోబర్ 3 నుంచి 5వ తారీఖు వరకు నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలంలో 2024 సంవత్సరంలో నిర్వహించడం జరిగింది. దీనిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం జరిగింది. దీనిలో జెడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల విద్యార్థిని కే అక్షయ టెన్త్ క్లాస్ రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల పిడి మరియు హ్యాండ్ బాల్ కోచ్ భాను గారు తెలియజేయడం జరిగింది. జాతీయ స్థాయి పోటీలు జనవరి 10 నుండి 14 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది. జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి విద్యార్థిని కే అక్షయ తెలంగాణ టీం హ్యాండ్ బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది . ఇందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రామారావు సార్ మరియు ఉపాధ్యాయ బృందం జాతీయ స్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. కొత్తపల్లి పాఠశాల నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనందున కొత్తపల్లి పాఠశాల పేరు ప్రతిష్టలు మరింత పెరిగాయని విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు విద్యార్థినిని కోచ్ భాను ని అభినందించడం జరిగింది. కొత్తపల్లి పాఠశాల క్రీడలకు నిలయంగా మారాలని అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుడు భాను సేవలను వినియోగించుకోవాలని క్రీడాకారులను అత్యున్నత స్థానానికి ఎదగాలని గ్రామస్తులు ప్రత్యేకంగా కోరడం జరిగింది.

## విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ....



**లక్షెట్టిపేట జనవరి 9(మన వార్త రిపోర్టర్ మధు చారి)** విద్యారంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని బిసి బాలుర, బాలికల వసతి గృహాలను ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ దుర్గాప్రసాద్ , జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజు వీరు లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్యార్థుల సంక్షేమం, విద్యార్థుల అభివృద్ధి కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలన్నారు. విద్యార్థులు చదువు ద్వారానే దేశానికి సేవ చేసే వారిగా తయార వుతారని తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా వివిధ శాఖల అధికారులు అందించిన బ్లాంకెట్ల ను కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ పి జనార్ధన్, వసతి గృహ సంక్షేమ అధికారులు బి శ్రీనివాస్, రమేష్, వెంకటేష్, బ్రహ్మజ హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రీడింగ్ పాడ్స్ పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి జనవరి 09(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండలంలోని సిద్ధపూర్ గ్రామ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అధేశాల మేరకు హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ తంగెలపెల్లి తిరుపతి ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల ఉపాధ్యక్షుడు మంథ రాజు ఆధ్వర్యంలో 10 వ తరాగతి విద్యార్తులకు ప్యాడ్‌లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమలలో ఇందిరమ్మ కమిటి అద్యక్షుడు అల్లా దేవేందర్,యుత్ అద్యక్షుడు కోడెపాక నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులుగా పూల సంతోష్



**జహీరాబాద్, జనవరి 9 (మన వార్తా):** భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులుగా పూల సంతోష్ ఎన్నికైనట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. తనపై పై నమ్మకంతో పట్టణ పార్టీ బాధ్యత అప్పగించినందుకు పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానని సంతోష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కి, బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి కి, మాజీ ఎంపీ బీబీ పాటిల్ కు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి కి, నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తిరెడ్డి కి, జిల్లా నాయకులు గొల్ల భాస్కర్ కు రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులకు పూల సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు.

# భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ



**-మోడల్ స్కూల్ కిఆగిపోయిన రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి...**
**-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి...**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్....**

బోయిన్పల్లి జనవరి 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వలన విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూలి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండల మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వల్ల చాలామంది విద్యార్థులు కాలేజీలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడతా ఉంది. మరియు అదేవిధంగా మోడల్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేకపోవడం వల్ల చలికాలం సమయములో ప్రొద్దున లేచి వంట చేసుకోవడానికి అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడుతుంది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి అదేవిధంగా బోయినపల్లి మండల కేంద్రంలో బస్సు సౌకర్యాలు మారుమూల గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు అనేకంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి కాబట్టి తక్షణమే ఈ సమస్యల పైన ప్రభుత్వం స్పందించి ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో %వీ=ా% గారికి వినతి పత్రాలు అందించడం జరిగింది పక్షాన కోరడం జరుగుతా ఉంది లేని పక్షంలో విద్యార్థులంతా కలుపుకొని ఉద్యమాలకు పిలుపునిస్తామని సందర్భంగా హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాత్విక్ ఉదయ్ తదిరులు పాల్గొన్నారు

## హెవీ వెకిహిల్స్ నడిపే డ్రైవర్లు చాలా జాగ్రత్తగా వాహనాలను అప్రమత్తంగా నడపాలి



**-జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హానుమకొండ జిల్లా జనవరి 09(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**గురువారం హనుమకొండ ములుగు రోడ్డు పరిధిలోని ఆర్టీసీ శిక్షణ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం, లైట్, హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ ముగింపు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుండి ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. హెవీ వెహికల్ నడపడం మామూలు విషయం కాదని,చాలా జాగ్రత్తగా నడపాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. డ్రైవింగ్ లో నైపుణ్యాలను గురించి శిక్షణలో తెలుసుకున్నారని అన్నారు. అర్బన్ ప్రాంతంలో ఉన్న జిల్లాకు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలన్నారు. శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రాయితీ వస్తుందని,జిల్లా స్థాయి కమిటీలో సబ్సిడీని అప్రూవ్ చేస్తుంటామన్నారు. శిక్షణ పొందిన వారు వెహికల్ లోన్ తీసుకునేందుకు కన్సిడర్ చేస్తామన్నారు. జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో వచ్చే వారంలో జాబ్ మేళాను కృషి చేస్తామన్నారు. రోడ్డు సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ జిఎం ఆనంద్, రవాణా శాఖ డీటీసీ శ్రీనివాస్, ఆర్టీసీ డైరెక్టర్ ట్రైనింగ్ సుధా పరిమళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఆర్టీసీ ఐటిఐ ప్రిన్సిపల్ అర్పిత, ఇతర అధికారులతో పాటు శిక్షణ పొందిన డ్రైవర్లు పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో సత్తా చాటుతాం



**-కాంగ్రెస్ హవా కొనసాగిస్తాం...**
**-ప్రభుత్వ పథకాలతోనే గెలుపు మార్గం సుగమం...**
**-మానకొండూర్ ఎమ్మెల్యే: డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**
**శంకరపట్నం:-జనవరి09(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్థానిక సమరంలో కాంగ్రెస్ విజయం ఖాయమని,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు విజయవంతమయ్యాయని, పార్టీశ్రేణులంతా సమావేశాలకు ఉత్సాహంగా తరలి వచ్చారని, వారిలో సమరోత్సాహం కనిపించిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య గల తేడాలను ప్రజలకు విడమరచి చెప్పాలని,అలాగే స్థానిక సమరానికి సమాయత్తం కావాలని,ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాలని పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తామని, పంచాయతీలపై పార్టీ పతాకాలు ఎగురవేస్తామని కార్యకర్తలు ధీమాగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల అన్ని వర్గాలు ప్రజలు లబ్ధిపొందుతున్నారని, ప్రభుత్వ పథకాలతోనే గెలుపు మార్గం సుగమవుతుందని ఆయన ధీమావ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మానకొండూర్ నియోజకవర్గంలో 330 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. గత బీఆర్ఎస్ నిర్బంధ, నిరంకుశ పాలనలో ప్రజలు అష్టకష్టాలకు గురయ్యారని, ఓట్లేసి గెలిపించిన ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా ముఖం చాటేశారని ఎమ్మెల్యే విమర్శించారు. అందుకే తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ కు పట్టం గట్టారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని, కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ముఖ్యంగా రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూడగలుగుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలందరికీ అండగా నిలుస్తున్నామన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు.

# పూర్వ విద్యార్థుల దాతృత్వం..



**-ఆర్ఓ మినరల్ ప్లాంట్ మరమ్మతుకు విరాళం అందజేత...**

**హుజురాబాద్,జనవరి09( మన వార్త ప్రతినిధి):**

చదువుకున్న కళాశాలను మరవకూడదనే ఉద్దేశంతో, కళాశాలలో ఉన్న నీటి సమస్యను గుర్తించి మేమున్నాం అని ముందుకు వచ్చారు పూర్వ విద్యార్థులు. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం 1986 – 88 ఎం బైపిసి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు " మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ " సంస్థ ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల మంచినీటి (తాగునీటి) కోసం ఏర్పాటు చేసిన ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మతు కై 25 వేల రూపాయల చెక్కును కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు కు పూర్వ విద్యార్థులు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, కార్యదర్శి గుంటి రవీందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కొర్ని సమ్మిరెడ్డి, ఫక్రుద్దీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, కేసరి మధుకర్ రావు, చోల్లేటి గంగాధర్, దేవత రవి, విజయ నిర్మల, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వేల్పుల రత్నం, కళాశాల అధ్యాపకులు తులసీదాస్, మురళి, మనోహర్, విజయేందర్ రెడ్డి, వాసుదేవ రావు, మహిళా అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం...

**-ప్రజల అభిప్రాయానికి పోలీసులు విలువ ఇస్తాం ఎఎస్పి శివం ఉపాధ్యాయ..**



**ఏటూరునాగారం జనవరి 9 మనవార్త** తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం,పోలీసులు ప్రజల అభిప్రాయాన్ని విలువ ఇవ్వడం జరుగుతుంది. అనే పోస్టర్ ను ఏటూరు నాగారం సబ్ డివిజన్ కేంద్రంలో గురువారం రోజున ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆవిష్కరించారు.డీజీపీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు గురువారం రోజున ఏటూరు నాగారం సీఐ,ఎస్సై ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ మొట్ట మొదటిసారిగా తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం సేకరణ పోస్టర్ ను ఏఎస్పీ ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు అందిస్తున్న సేవలుపై ప్రజల్లో నేలకొన్న అభిప్రాయాలు తెలియజేయడం కోసం క్యూఆర్ కోడ్ ను ప్రజలకు అందుబాటులో తీసుకోవడం జరిగిందన్నారు.తమ తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని సూచించారు.ప్రజా సమస్యలే పరిష్కారం ధ్యేయంగా పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్,వాజేడు మండలం పేరూరు ఎస్సై ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్,వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై ఎన్.రాజకుమార్, వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు..

**-మున్సిపల్ చైర్మన్ అన్నారు....**



**జమ్మికుంట, జనవరి 09( మన వార్త ప్రతినిధి):** బీ ఆర్ ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలిస్ స్టేషన్ కు తరలించారు. టీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ ను అరెస్టు పట్ల జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ సి బీ విచారణలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ను పోలీసులు హస్ అరెస్టు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రశ్నించినందుకు,ప్రశ్నించే గొంతును నొక్కే విధంగా కే టీ ఆర్ ను అరెస్టు చేయడం సరికాదని అన్నారు. కే సి ఆర్ రైతులకు రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాలు ప్రవేశపెట్టారు అని తెలిపారు.దేశంలోనే తెలంగాణ ను అభివృద్ధి లో ముందించిన గంత కే సి ఆర్ కే దక్కిందన్నారు. ఆ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా సీ ఏం రేవంత్ రెడ్డి రైతులను మభ్యపెడుతుంటే ప్రశ్నించినందుకే అరెస్టు చేశారని తెలిపారు. అరెస్టు చేసినా, భయభ్రాంతులకు గురిచేసినా ఆరు హామీలను నెరవేర్చేంతవరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని చెప్పారు.అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కప్పిపుచ్చడానికి ప్రజల దృష్టి మళ్లించడానికి సీ ఏం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.

## శివాజీ శాఖ ఆధ్వర్యంలో 6000 వేల రూపాయల ఆర్థిక సాయం



**జనవరి 9 మన వార్తా ప్రతినిధి** గట్టుఇప్పలపల్లి ఆర్ఎస్ఎస్ శివాజీ శాఖ ఆధ్వర్యంలోఅగ్గి రాములు మనుమడు భాస్కర్ .అకాలంగా మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న శివాజీ శాఖ కార్యకర్తలు వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణమే ఆర్థిక సహాయంగా 6000 రూపాయలు అందించడం జరిగింది.వారి కుటుంబానికి ఎప్పుడు మేము ఎల్లవేళలా మీకు తోడుంటామని ఒక భరోసా కల్పించడం జరిగింది. ఈ భూమి మీద ఎవ్వరం ఎవరికి శాశ్వతం కాదు. అందరం ఎప్పుడో ఒకప్పుడు వెళ్ళిపోవాల్సిన వాళ్ళం మాత్రమే.ఈ కార్యక్రమంలో గట్టుఇప్పలపల్లి శివాజీ శాఖ కార్యకర్తలు.జినుకుంట్ల భాస్కర్.కళ్యాణ్కర్ సాయిరాం.బోల్లిరమేష్.ఎదురేశేఖర్ .పెంట మాల మహేష్. కళ్యాణ్కర్ శరత్. బొర్ర గోపాల్. రాకేష్. తదితరులు పాల్గొనడం జరిగింది.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

కొత్తగూడెం లీగల్ :: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు భవన ప్రాంగణంలో ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగినదిమహిళా న్యాయవాదులు,న్యాయ శాఖ మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి కోలహాలాన్ని వారం రోజుల ముందే ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టులో ముగ్గుల పోటీల విజేతలను ప్రకటించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి, న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఏ.సుచరిత, కే సాయి శ్రీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, దూదిపాల రవికుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, అత్తలూరి మనోరమ, జీకే అన్నపూర్ణ, ఎస్. భానుప్రియ,మీనా కుమారి, న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, డి రవి, ప్రమీల, యాద రమణ సీనియర్,జూనియర్ న్యాయవాదులు,,కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ కు భారత్ వరల్డ్ రికార్డు అవార్డు..



**హుజురాబాద్,జనవరి 09( మన వార్త ప్రతినిధి):** హుజరాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ సేవ సంస్థ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఇంటర్నేషనల్ భారత్ ప్రతిభ రత్న అవార్డు గ్రహీత, ప్రజాకవి, రచయిత సామాజికవేత్త డాక్టర్ నాగుల సత్యం గౌడ్ భారత్ వరల్డ్ రికార్డ్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డు కమిటీ సత్యం గౌడ్ సామాజిక, ఆధ్యాత్మిక సేవలను సేవలను గుర్తించి, చతుష్టి కలలు, సంక్రాంతి సంబరాలు, గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రపంచ భారత్ వరల్డ్ రికార్డు అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతిలో గురువారం అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డు కమిటీ వ్యవస్థాపకులు కదిరి వెంకటరమణరావు తో పాటు డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి ఫార్మర్ ఆఫ్ పార్లమెంట్ అండ్ మినిస్టర్, చకిలం అసోసియేషన్ డైరెక్టర్ చకిలం సుధాకర్, ఇంటర్నేషనల్ ఫిలిం జూరీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కమిటీ డాక్టర్ నాగులపల్లి పద్మిని, టీవీ అండ్ మూవీ ఆర్టిస్టు బేబీ శ్రీదేవిలు చేతుల మీదుగా సత్యం గౌడ్ కు అవార్డు ప్రధానం చేశారు. అనంతరం సత్యం గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారత్ వరల్డ్ రికార్డు కమిటీ వ్యవస్థాపకులు కదిరి వెంకట రమణ రావు మాట్లాడుతూ సత్యం గౌడ్ సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రయోజకులుగా ఎదగాలనే సంకల్పంతో సెమినార్లు నిర్వహిస్తూ, ప్రతి విద్యార్థి ప్రయోజకుడిగా ఎదగాలని కాంక్షించే సత్యం గౌడ్ నిస్వార్థ సేవలు ఆదర్శప్రాయమన్నారు. కవిగా, రచయితగా సమాజానికి ఉపయోగపడే రచనలు రాణిస్తూ, విలువలు పెంపొందించే రచనలు చేస్తున్న సత్యం గౌడ్ రచనలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. ప్రజాకవి రచయిత డాక్టర్ నాగుల సత్యం గౌడ్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకొని, మంచి మార్గాన్ని ఎంచుకొని సన్మార్గంలో జీవిస్తూ ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ విలువైన పౌరులుగా ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశ రక్షణలో, దేశభక్తిలో ముందంజలో ఉండి దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలన్నారు. ఎందరో నృత్య కళాకారులను, కవులను, కళాకారులను, సామాజిక వేత్తలను, సమాజానికి ఉపయోగపడే విద్యావేత్తలను, ప్రోత్సహిస్తూ కలనే వృత్తిగా దైవంగా భావిస్తూ ఎందరికో సత్కారాలు అవార్డులు, వరల్డ్ రికార్డు అవార్డులు అందజేస్తున్న అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డు సంస్థ వ్యవస్థాపకులు కదిరి వెంకట రమణారావు సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కవులు రచయితలు, గురువులు, విద్యావేత్తలు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, వివిధ సంస్థల డైరెక్టర్లు, చైర్మన్లు, న్యాయవాదులు, చిన్నారులు, నృత్య కళాకారుల తదితరులు పాల్గొన్నారు.

## తుంబూరు దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఈ నెల 12వ తేది నాడు పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి నుండి కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయం వరకు నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీకి రావాలని ఆహ్వానించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన కార్తీక్ ను తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి మంత్రి పొంగులేటి వెన్నుదన్నుగా ఉంటారని, క్షేత్రస్థాయిలో పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులైన కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుంచెం వెంకటేష్, పల్లి ప్రణయ్, తాటి పవన్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ జయ సూర్య లను చీకటి కార్తీక్ పరిచాయం చేసారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలు..



**జమ్మికుంట, జనవరి 09( మన వార్త ప్రతినిధి):** వాసవి వనిత క్లబ్ జమ్మికుంట ఆధ్వర్యంలో విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులు వేసిన ముగ్గులు ఎంతో ఆకర్షణీయంగా నిలిచాయి. ముగ్గులను ఎంపిక చేసి మొదటి, రెండవ,మూడవ,నాలుగవ, కన్సిలేషన్ బహుమతులను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు స్వామి శెట్టి అఖిలాండం, కార్యదర్శి నూక సంధ్యారాణి, ట్రెజరర్ దోమ కుంట జ్యోతి,మాజీ ప్రెసిడెంట్ మద్ది లావణ్య,వాసవి వనిత క్లబ్ కార్యవర్గ సభ్యులు,మాతృమండలి సభ్యులు, ముక్క జయంతి,చిదురాల జ్యోతి, గుడిపాటి పద్మ,పాఠశాల ప్రధాన ఆచార్యులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెదురుపల్లి నుండి బుగ్గ కాల్వ తండా వరకు రోడ్డు మంజూరు చేయండి



**జనవరి 9 మన వార్త ప్రతినిధి.**

చెదురుపల్లి గ్రామ యువకుడు పోలే అశోక్ నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రం చెదురుపల్లి గ్రామ యువ నాయకులు పోలే అశోక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెదురుపల్లి గ్రామం నుండి బుగ్గ కాల్వ తండాకు రోడ్డు మంజూరు చేయగలరని స్థానిక ఎమ్మెల్యేను కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు మండలంలో అన్ని గ్రామాల్లో రోడ్లు మంజూరు చేయించారు మా చెదురుపల్లి గ్రామాన్ని కొంచెం దృష్టిలో ఉంచుకొని బుగ్గ కాల్వ తండా వరకు బీటి రోడ్డు మంజూరు చేయండి ఆ తండా నుండి రైతులు ప్రజలు పతినిత్యం పనినీప్తంగా రోజు వెల్దండకు వెళ్ళవలసి వస్తుంది అక్కడి నుండి బస్సు సౌకర్యం కూడా లేదు రైతులు గాని ప్రజలు కానీ చాలా ఇబ్బంది గురవుతున్నారు చెదురుపల్లి నుండి తండాకు వెళ్లే దారిలో మూడు నాలుగు వందల ఎకరాలు పొలాలు ఉన్నాయి రైతులు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది మరియు ఈ రోడ్డు నుండి ఎర్రవెల్లి గోకారం గ్రామాలకు కూడా రైతులు వెళ్తారు దయచేసి స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆ తండాకు బీటి రోడ్డు మంజూరు చేయండి ఆ తండాకు వెళ్లాలంటే రోడ్డు కరెక్టుగా లేదు గుంతలు మాయంగా అయింది రోడ్డు బైకులు గాని ఆటోలు గానీ వెళ్లాలంటే తండ గ్రామ ప్రజలు చాలాఇబ్బందిగురవుతున్నారు.ఆ తండా ప్రజలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు మంజూరు చేయగలరని ఈ సందర్భంగా యువ నాయకులు తెలియజేశారు.

# కొండపర్తిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు



**ములుగు జనవరి 9 మనవార్త** రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.గురువారం తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామంలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో రాష్ట్ర గవర్నర్ ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంలో రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లాలోని ఒక గ్రామంను దత్తత తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించి గవర్నర్ కొండపర్తి గ్రామంను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించరని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకోవడం చాలా అదృష్టంమని అన్నారు. గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం ద్వారా మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.స్కూల్ అంగన్వాడి భవనాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.తరగతి గదులలో డ్యూయల్ డేస్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు,డ్రైనేజ్ నిర్మించుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడని త్వరలో ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షలు మంజూరు అవుతాయని, ఇండ్లు నిర్మించుకోవడానికి గ్రామ ప్రజలు అందరు కలిసి ఒక ప్రణాళిక రూపొందించు కావాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ఈ వీరభద్రం,ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వరరావు,మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.